ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 20.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో "1-డే కౌంట్ డౌన్ ఈవెంట్" ఈరోజు ఘనంగా జరిగింది.

2. పచ్చదనాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

3. రేపు నిర్వహించనున్న నీట్ జాతీయ అర్హత , ప్రవేశ పునఃపరీక్షకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇవాళ దేశ వ్యాప్తంగా మాక్‌డ్రిల్ చేపడుతోంది.

4. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వడగాలులు కొనసాగుతాయని , దక్షిణ తెలంగాణ జిల్లాలో సాయంత్రం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**1-డే కౌంట్ డౌన్ యోగా:**

ప్రపంచవ్యాప్తంగా రేపు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ ఏడాది "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా ఎంపిక చేశారు. యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో " 1-డే కౌంట్ డౌన్ ఈవేంట్" ఈరోజు

ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా , మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ , రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ , తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. భారతదేశం విశ్వగురువుగా నిలి చేందుకు మన సంస్కృతి , సంప్రదాయాలే కారణమని, ప్రపంచానికి మనదేశం అందించిన అత్యంత గొప్ప , అపురూపమైన కానుక 'యోగా' అని అన్నారు.

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ... వేల సంవత్సరాలుగా మానవాళికి ఆరోగ్యకరమైన జీవనం , మానసిక ప్రశాంతత , ఆధ్యాత్మిక సమతుల్యతకు మార్గం చూపిన భారతదేశపు సనాతన జ్ఞాన సంప్రదాయం యోగా అని చెప్పారు.

**సౌండ్ బైట్ - శివ ప్రతాప్ శుక్లా**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రాచీన యోగాను ప్రపంచానికి పరిచయం చేసి అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం కల్పించిన వ్యక్తి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అని అన్నారు. మోదీ చొరవతోనే ఐక్యరాజ్య సమితి అధికారికంగా జూన్ 21వ తేదీని 'అంతర్జాతీయ యోగా దినోత్సవం 'గా ప్రకటించిందనీ. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయ మని చెప్పారు.

**సౌండ్ బైట్ - కిషన్ రెడ్డి**

GS/RNU/HYD

**YOGA STATE**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ , ప్రయివేట్ పాఠశాలల్లో రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించాలని పాఠశాల విద్యశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశించారు.

Desk

**YOGA VIKARABAD**

నేటి పరుగుల జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగానే ఉత్తమ మార్గమని వికారాబాద్ జిల్లా పతంజలి యోగ సమితి గౌరవ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి

అన్నారు. ఈ నెల 21న తాండూరులో భారీ యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన ఆకాశవాణి మాట్లాడుతూ తెలియజేశారు.

**బైట్ ...** శ్రీధర్‌రెడ్డి, యోగ సమితి గౌరవ అధ్యక్షులు

పిటిసి, వికారాబాద్

**YOGA-VANAPARTHY**

వనపర్తి జిల్లాలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆ జిల్లా క్రీడలు , యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్‌రెడ్డి తెలిపారు. గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 6 గంటలకు జరిగే కార్యక్రమంలో విద్యార్థులు , అధికారులు, యోగా సంఘాల సభ్యులు పాల్గొనాలని సుధీర్‌రెడ్డి కోరారు.

బైట్ : సుధీర్ రెడ్డి

పీటీసీ, వనపర్తి

**యోగా – సిరిసిల్ల**

యోగా ద్వారా శారీరక మానసిక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని , రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ ఆయుష్ ఆరోగ్య మందిర్ యోగా శిక్షకులు , ఎలిగేటి కృష్ణ ఆకాశవాణితో మాట్లాడుతూ....

బైట్ ... ఎలిగేటి కృష్ణ

పిటిసి, సిరిసిల్ల

**YOGA-SIDDIPET**

సిద్ధిపేటకు చెందిన యోగా శిక్షకులు బీర్కూరి మనోహర్ అన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

బైట్: ప్రముఖ యోగా ట్రైనర్ బీర్కూరి మనోహర్

పీటీసీ, సిద్ధిపేట

**జూపల్లి-మంత్రి- నాగర్ కర్నూల్**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ లో వన మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ... పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులను ఎదుర్కోవాలంటే విస్తృత స్థాయిలో మొక్కలను పెంచాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమని చెప్పారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఎంపీ మల్లు రవి , నాగర్‌కర్నూల్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి , డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ, నాగర్ కర్నూల్

**KISAN SAMMAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత నిధులను విడుదల చేస్తారు. దేశ వ్యాప్తంగా 9 కోట్ల 44 లక్షల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 18 వేల 880 కోట్ల రూపాయలకు పైగా నిధులను నేరుగా జమ చేస్తారు.

NSD

**REV. NTA-EXAM PREPAREDNESS**

దేశ వ్యాప్తంగా రేపు జరిగే నీట్ యూజీ పునఃపరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల్లోని 565 నగరాల్లో మొత్తం 22.79 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. పరీక్షను పర్యవేక్షించేందుకు 2 లక్షల మందికి పైగా సిబ్బందిని నియమించారు. అక్రమాలను అరికట్టేందుకు సీసీటీవీ నిఘా, బయోమెట్రిక్ వెరిఫికేషన్, జీపీఎస్ ఎస్కార్ట్ వాహనాలతో వివిధ రకాల భద్రతను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఈరోజు దేశ వ్యాప్తంగా NTA మాక్ డ్రిల్ చేపట్టింది. పరీక్షల్లో

మోసాలకు కారణమయ్యే చట్టవిరుద్ధమైన కంటెంట్ వ్యాప్తిని అడ్డుకోవడానికి టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది.

**NSD**

**PIB**

గడిచిన 12 ఏళ్లలో భారత ప్రభుత్వం సాధించిన విజయాలు, దేశంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులపై హైదరాబాద్ కవాడిగూడలోని CGO టవర్స్ లో, PIB ఆధ్వర్యంలో 'వార్త' ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ... గత 12 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం పలు రంగాల్లో గణనీయ పురోగతి సాధించిందని చెప్పారు.

పీటీసీ, హైదరాబాద్

**WEATHER UPDATE**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు కూడా వడగాలులు కొనసాగుతాయని , దక్షిణ తెలంగాణ జిల్లాలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. హైదరాబాద్ లో రాత్రి అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

PN

**లోక్ అదాలత్- ములుగు**

కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంలో లోక్ అదాలత్‌లు కీలకమని ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి, మాట్లాడుతూ... రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. సివిల్, ప్రీ-లిటిగేషన్, క్రిమినల్ కాంపౌండబుల్ కేసుల పరిష్కారం కోసం నాలుగు బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పీటీసీ, ములుగు

**నల్లగొండ- లోక్ అదాలత్**

కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌లు సమర్థ వేదికగా నిలుస్తాయని నల్లగొండ జిల్లా జడ్జి పవన్‌కుమార్ అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు.

పీటీసీ, నల్లగొండ

**కరీంనగర్- లోక్ అదాలత్**

కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంలో లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తాయని కరీంనగర్ జిల్లా సెషన్స్ జడ్జి శివకుమార్ అన్నారు. జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు , అధికారులు పాల్గొన్నారు.

పీటీసీ, కరీంనగర్

**ఆసిఫాబాద్- మాదకద్రవ్యాలు**

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈనెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపరాణి తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో పోటీలు , ఈ-ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**గుత్తా సుఖేందర్ రెడ్డి**

కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేయించుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించారు.

పీటీసీ, నల్లగొండ

**పెద్దపల్లి**

విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు గవర్నర్ , ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం లభించడంపై ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హర్షం వ్యక్తం చేశారు.

పీటీసీ, పెద్దపల్లి